




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబరు 28, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




శిశువును అమ్మేసిన

## గిరిజన దంపతులు

మళ్లీ అమ్మాయే పుట్టడంతో
ఆడశిశువును విక్రయించిన దంపతులు

చెల్లెలిని ఇవ్వొద్దంటూ వారి కుమార్తెల రోదన



'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్...

## అన్ని రాష్ట్రాలకు నోటీసులు

- 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ
- అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ
- మోసాలకు సంబంధించిన ఎఫ్ఐఆర్ వివరాలు సమర్పించాలని ఆదేశం
- ఇది దేశవ్యాప్త కుంభకోణం.. దర్యాప్తు సీబీఐకి అప్పగించేందుకు మొగ్గు
- ఈ మోసాల వెనుక మయన్మార్, థాయ్‌లాండ్ ముఠాలు ఉన్నాయని వెల్లడి

మూడోసారి అధ్యక్ష పదవికి సై..

## ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు



పోటీ చేయడాన్ని
ఇష్టపడతానంటూనే,
దానిపై ఇంకా
ఆలోచించలేదని వెల్లడి

అమెరికా రాజ్యాంగం ప్రకారం
అధ్యక్ష పదవికి రెండుసార్లకు
మించి లేని అవకాశం

తన వారసులుగా మార్కో
రూబియో, జేడీ వాన్స్‌ల పేర్లను
ప్రస్తావించిన ట్రంప్



మొంథా తుపాను ఎఫెక్ట్

# తెలంగాణలో నేడు, రేపు అతి భారీ వర్షాలు.. 92 రైళ్లు రద్దు

## బంగాళాఖాతంలో తుపానుగా మారిన వాయుగుండం

- నేడు కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం
- రాష్ట్రానికి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- పంట నష్టం జరగకుండా చూడాలని సీఎం రేవంత్ ఆదేశం
- దక్షిణ మధ్య రైల్వే 92 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 27 : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి 'మొంథా' తుపానుగా మారింది. ఆదివారం రాత్రి ఇది తుపానుగా మారినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ తుపాను నేటి ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడి, సాయంత్రం లేదా రాత్రికి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ సమీపంలో, మచిలీపట్నం–కళింగపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు

(మిగతా 2వ పేజీలో)

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫారసు.. వచ్చే నెల 23న గవాయ్ రిటైర్మెంట్
24న జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం!

న్యూఢిల్లీ: పదవీ విరమణ చేయబోతున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తన వారసుని పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. తన తర్వాత సుప్రీంకోర్టులో సీనియర్ మోస్ట్ జడ్జిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్‌ను తదుపరి సీజేఐగా నియమించాలని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు తెలిపారు. దీంతో 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ వచ్చే నెల 24న ప్రమాణ స్వీకారం చేసే అవకాశం కనిపిస్తున్నది. జస్టిస్ గవాయ్ వచ్చే నెల 23న పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 2019 మే 24న నియమితులయ్యారు. సీజేఐ పదవిని చేపడితే దాదాపు 15 నెలలపాటు, అంటే, 2027 ఫిబ్రవరి 9 వరకు

(మిగతా 2వ పేజీలో)





రెండేండ్లలో 161మంది

## ఆటోడ్రైవర్ల ఆత్మహత్య

- పేదల ఉసురుతీయడమే ఇందిరమ్మ రాజ్యమా?
- తులం బంగారమియ్యలే.. పింఛన్లు పెంచలే!
- వాటాల్లో మునిగితేలుతున్న సీఎం, మంత్రులు
- ఎన్నికలో దండుపాళ్యం బ్యాచ్‌ను తరిమికొట్టండి
- కారుకు ఓటేసి.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- తెలంగాణభవన్ వరకు ఆటోలో ప్రయాణం



రేపు 'సినీ కార్మికుల' అభినందన సభ..

## హాజరుకానున్న రేవంత్

- సాయంత్రం 4 గంటలకు 'సినీ కార్మికుల' అభినందన సభ
- యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనున్న సభ
- కార్యక్రమానికి హాజరు కానున్న సినీ పెద్దలు

# రెండేండ్లలో 161మంది ఆటోడ్రైవర్ల ఆత్మహత్య

### పేదల ఉసురుతీయడమే ఇందిరమ్మ రాజ్యమా?
### తులం బంగారమియ్యలే.. పింఛన్లు పెంచలే!
### వాటాల్లో మునిగితేలుతున్న సీఎం, మంత్రులు
### ఎన్నికలో దండుపాళ్యం బ్యాచ్‌ను తరిమికొట్టండి
### కారుకు ఓటేసి.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
### తెలంగాణభవన్ వరకు ఆటోలో ప్రయాణం



హైదరాబాద్, అక్టోబర్ 27 : మూడు రంగుల జెండా కింద మూడు చక్రాలు నలిగిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాపోయారు. ప్రతినెలా రూ.వెయ్యి భృతి ఇస్తామని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీలిచ్చి మోసం చేయడంతో రెండేండ్లలో 161 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని అసెంబ్లీలో అడిగితే తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెచ్చిన రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని ఎత్తేసి మోసం చేసిందని నిప్పులు చెరిగారు. నాడు డీజిల్ ధరలు పెంచి పన్నుల రూపంలో మోదీ, కేసీఆర్ ప్రజలను దోచుకుతింటున్నారని ఆరోపించిన రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా డీజిల్ ధరలను ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు. సోమవారం ఆయన జూబ్లీహిల్స్ నుంచి తెలంగాణ భవన్ వరకు ఆటోలో ప్రయాణించి ఆటోడ్రైవర్లకు సంఘీభావం తెలిపారు. అనంతరం తెలంగాణ భవన్‌లో బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తాను ప్రయాణించిన ఆటో డ్రైవర్ మస్రత్‌అలీ ఆటోవాలాల దయనీయ పరిస్థితులను వివరించారని చెప్పారు. గతంలో ఆయనకు రెండు ఆటోలు ఉండేవని, ఒకటికి కిరాయికి ఇచ్చి మరోటి సొంతంగా నడుపు కొనేవాడని తెలిపారు. గతంలో రాహుల్‌గాంధీ కూడా ఆయన అద్దెకిచ్చిన ఆటోలో ప్రయాణించి అనేక హామీలు గుప్పించిన విషయాన్ని మస్రత్ అలీ చెప్పారని వివరించారు. కానీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని వాపోయారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రోజుకు రూ. 2500 సంపాదించి రంది లేకుండా బతుకెళ్లదీసిన మస్రత్.. ఇప్పుడు ఉన్న ఆటోలను అమ్మి కిరాయి ఆటో నడుపుతూ కేవలం రోజుకు రూ.600 సంపాదిస్తూ బతుకుబండీ లాగిస్తున్నాడని చెప్పారు. రాష్ట్రంలోని అందరు ఆటోడ్రైవర్ల పరిస్థితి ఇంచుమించు ఇదేవిధంగా ఉన్నదని చెప్పారు.

#### ఓట్ల కోసం ఉద్దెర హామీలు

నాడు ఓట్ల కోసం ఉద్దెర హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి..ఇప్పుడు ఎగనామం పెట్టి ఓటేసిన ప్రజలను నిలువునా ముంచుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని, ఆడబిడ్డలకు నెలకు రూ. 2500 ఖాతాల్లో జమచేస్తామని, బిడ్డ పెండ్లి చేస్తే తులం బంగారం పెడతామని అరచేతిలో స్వర్గం చూపి ఇప్పుడు ఖజానాలో పైసల్లేవని సాకులు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లకు రూ. 24,000, ఆడబిడ్డలకు రూ. 60,000, వృద్ధులకు రూ.48,000 చొప్పున కాంగ్రెస్ సర్కారు బాకీ పడ్డదని చెప్పారు.

#### సుస్మిత ప్రశ్నలకు సమాధానాలేవి?

పాలనను గాలికొదిలేసిన ముఖ్యమంత్రి, మంత్రులు కమీషన్ల కోసం కుమ్ములాడుకుంటున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ మధ్య నెలకొన్న వివాదమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. మంత్రి ఇంట్లో తలదాచుకున్న నిందితుడిని అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులను అడ్డుకున్న మంత్రి కూతురు సుష్మిత సీఎం అక్రమ బాగోతాలను బట్టబయలు చేసిందని గుర్తుచేశారు. 'ఓ సిమెంట్ కంపెనీ డైరెక్టర్‌ను బెదిరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డే గన్ పంపించారు.. ఆయన అనుచరుడు రోహిన్‌రెడ్డే సదరు కంపెనీ డైరెక్టర్ కణతకు గురిపెట్టారు..సీఎం సోదరులు మంచిరేవుల భూములు ఆక్రమించుకొనేందుకు యత్నిస్తున్నారు' అంటూ సుస్మిత చేసిన ఆరోపణలకు సీఎం ఇప్పటివరకు సమాధానం ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. మంత్రి ఓఎస్డీ గన్‌పెట్టారో, రోహిన్‌రెడ్డి బెదిరించారో గాని మొత్తానికి ఈ దందాల వ్యవహారం నిజమేనని బాహ్యప్రపంచానికి తెలిసిపోయిందని, కానీ పోలీసులు మాత్రం ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, కంపెనీ డైరెక్టర్‌ను విచారించకుండా వదిలేయడం దుర్మార్గమని నిప్పులు చెరిగారు. బస్టాప్‌లలో ఆటోలు పెట్టుకొంటే అమా యకులపై ఫైన్లు విధిస్తూ కేసులు పెట్టి వేధింపులకు గురిచేసే పోలీసులు అధికారపార్టీ నేతల అడుగులకు మడుగులొత్తడం తీవ్ర ఆక్షేపణీయమని మండిపడ్డారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే సీఎం, మంత్రుల అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

#### కారును పోలిన గుర్తులపై జాగ్రత్త

కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్మూధైర్యంలేక కాంగ్రెస్ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని కేటీఆర్ విరుచుకుపడ్డారు. బ్యాలెట్ పేపర్‌లో కారును పోలిన గుర్తులను పెట్టించి ప్రజలను మోసం చేసేందుకు ఎత్తుగడ వేస్తున్నారని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూడో నంబర్‌ను చూసి కారు గుర్తుపై ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. పొరపాటు చేసి ద్రోహపు పార్టీకి అవకాశం ఇవ్వద్దని అభ్యర్థించారు. ఆటోడ్రైవర్లు, కార్మికులు ఇంటింటికీ వెళ్లి బాకీ కార్డులను పంచి హస్తం పార్టీ మోసాలను ఎండగట్టాలని కోరారు. కేసీఆర్ పాలన తిరిగిరావాలంటే జూబ్లీహిల్స్‌లో సునీతమ్మను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని తేల్చిచెప్పారు.

# శిశువును అమ్మేసిన గిరిజన దంపతులు



తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఆడ శిశువు పుట్టిన పదిరోజులకే గిరిజన దంపతులు విక్రయించారు. వివరాల్లోకి వెళితే.. నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలం యల్లాపురంతండాకు చెందిన కొర్ర బాబు%-%పార్వతి దంపతులు నల్లగొండలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. పార్వతి మొదటి కాన్పు 2016లో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఉమ్మనీరు అధికంగా తాగడంతో పుట్టినబాబు అదే రోజున మృతిచెందాడు. ఆ తర్వాత పార్వతి రెండు, మూడు కాన్పుల్లోనూ ఆడపిల్లలకు జన్మనిచ్చింది. వారసుడి కోసం పార్వతి నాలుగోసారి గర్భం దాల్చింది. పది రోజుల క్రితం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవించగా.. మళ్లీ ఆడపిల్లే జన్మించింది. అయితే ముగ్గురు ఆడపిల్లలను సాకలేమని భావించిన ఆ దంపతులు ఆ శిశువు అమ్మకానికి సిద్ధమయ్యారు. మధ్యవర్తుల ద్వారా గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన దంపతులకు ఆడశిశువును రూ.3 లక్షలకు రెండు రోజుల క్రితం విక్రయించారు. బాబు%-%పార్వతి దంపతులు శిశువును విక్రయిస్తుండగా.. వారి కుమార్తెలు చెల్లిని ఇవ్వొద్దంటూ గుక్కపట్టి ఏడుస్తున్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అమ్మా, నాన్న చెల్లిని ఇవ్వకండి అంటూ ఏడుస్తున్న వీడియో చూసిన ప్రతి ఒక్కరి మనసు కలిచివేసింది. ఆ తర్వాత పార్వతి తన పుట్టినిల్లు పెద్దవూర మండలం ఊరబావితండాకు వెళ్లింది. శిశువుని విక్రయించిన విషయం కొర్ర బాబు అన్న సురేశ్‌నాయక్‌కు తెలియడంతో ఆ చిన్నారిని మనమే సాకుదామని విక్రయించిన శిశువును తిరిగి తీసుకురావాలని కుటుంబ సభ్యులపై ఒత్తిడి తీసుకొచ్చాడు. ఈ క్రమంలోనే విషయం అంగన్‌వాడీ అధికారుల దృష్టికి వెళ్లింది. అధికారులు వారి ఇంటికి వచ్చి వివరాలు సేకరించారు.

## 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్... అన్ని రాష్ట్రాలకు నోటీసులు

దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. ఈ తరహా మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. "దేశవ్యాప్తంగా ఒకేరీతిలో దర్యాప్తు జరిగేలా చూసేందుకు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నాం" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ఈ కేసుల దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సూచించింది. కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇలాంటి అనేక కేసులను సీబీఐ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందని కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి మాట్లాడుతూ, ఈ మోసాల వెనుక ఉన్న మనీలాండరింగ్ ముఠాలు భారత్ బయట నుంచి, ముఖ్యంగా మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్నాయని వివరించారు. విచారణ సందర్భంగా, హర్యానా ప్రభుత్వం స్పందిస్తూ... అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేసింది. సంబంధిత ఇతర ఎఫ్ఐఆర్‌ల వివరాలు సమర్పించేందుకు వారం రోజుల సమయం కోరగా, ధర్మాసనం అనుమతించింది. ఈ క్రమంలో, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పరిధిలో నమోదైన 'డిజిటల్ అరెస్ట్' సంబంధిత ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతానికి అధికారికంగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాల్సిన అవసరం లేదని, కేవలం కేసుల వివరాలను రికార్డుల రూపంలో అందించాలని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ నివేదికలు సమర్పించిన తర్వాత ఈ కేసుపై తదుపరి విచారణ జరగనుంది.

## 'స్థానికం'లో ప్రతిపక్షాలను తుడిచిపెట్టండి

ప్రగతిబాటన పయనిస్తుంది. ఇందుకు మన ప్రధాని నరేంద్ర మోదీయే చక్కని ఉదాహరణ'అని అమిత్ షా తెలిపారు. నిరుపేద టీ దుకాణం యజమాని ఇంట్లో పుట్టిన మోదీ..అంకితభావం, త్యాగశీలత, కష్టించే తత్వంతోనే భారత ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. మోదీ సారథ్యంలో బీజేపీ సైద్ధాంతిక పరమైన హామీలు..ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, ట్రిపుల్ తలాక్ వంటి వాటిని అమల్లోకి తెచ్చిందన్నారు. ఇందులో భాగమైన ఉమ్మడి పౌరస్మృతిని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఇప్పుడిక 2047నాటికి వికసిత్ భారత్ అనే కల సాకారానికి నడుం బిగించిందని అమిత్ షా వివరించారు. అనంతరం సీఎం ఫడ్నవీస్ మీడియాతో మాట్లాడారు. అమిత్ షా చేసిన ఊతకర్రలనే వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ.. స్నేహితులను ఊతకర్రలుగా భావించడం లేదన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు అర్థం తెలియని వారికే ఇలాంటి సందేహాలు వస్తాయన్నారు.

## తుమ్మిడిహెట్టి-సుందిళ్ల అనుసంధానం

తగ్గుతుందన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని తరలించాలనే పాత అలైన్‌మెంట్‌ను అనుసరిస్తే బొగ్గు నిక్షేపాలున్న భూముల గుండా సొరంగం తవ్వకాలు జరపడం ప్రమాదకరమని చెప్పారు. కొత్త అలైన్‌మెంట్‌తో ఇలాంటి భౌగోళిక ప్రతికూలతలను నివారించడంతోపాటు కాల్వ, సొరంగాల పొడవూ తగ్గి వ్యయభారం తగ్గుతుందన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఈ ప్రాజెక్టును పటిష్ట సాంకేతికత, ఆర్థిక సుస్థిరత, పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నిర్మించి ఎత్తయిన ప్రాంతంలో ఉన్న కరువు పీడిత ప్రాంతాలకు గోదావరి జలాలను సరఫరా చేయడమే తమ లక్ష్యమన్నారు. కొత్త అలైన్‌మెంట్‌కు సంబంధించి సాంకేతిక, ఆర్థిక అధ్యయనాలన్నీ పూర్తయిన తర్వాత తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో మళ్లీ జియోఫిజికల్, జియోటెక్నికల్ అధ్యయనాలు జరిపిన గతంలో జరిపిన సర్వేల సరిపోల్చుకుని చూడాలన్నారు. ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌తో గ్రావిటీ కాల్వ పొడవు 30 కి.మీ.ల నుంచి 13 కి.మీ.లకి, సొరంగం పొడవు 14 కి.మీ.ల నుంచి 10 కి.మీ.లకి, పంప్‌హౌస్‌ల సంఖ్య 15 నుంచి10 కి తగ్గుతాయని అధికారులు వివరించారు. కేవలం వ్యయం తగ్గింపే లక్ష్యం కాకుండా తరతరాలకు ఉపయోగపడేలా దీర్ఘకాలం మన్నిక కలిగి తక్కువ విద్యుత్ అవసరాలుండే ప్రాజెక్టు కోసం డిజైన్లు రూపొందించాలని మంత్రి ఆదేశించారు. అధ్యయనాలను సమగ్రంగా పూర్తి చేశాకే ప్రాజెక్టు సవరణ డీపీఆర్‌ను రూపొందించాలని చెప్పారు. డీపీఆర్‌ను మంత్రివర్గం ముందు ఉంచి ఆమోదిస్తామన్నారు. సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మిస్తే కాల్వలకు గ్రావిటీతో నీళ్లు అందుతాయని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇందుకోసం మహారాష్ట్ర సమ్మతి తీసుకోవడానికి తగిన సమయంలో సంప్రదింపులు ప్రారంభిస్తామని చెప్పారు. గతంలో ఎత్తు తగ్గించడంతో నీటి మళ్లింపు సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. సమ్మక్క%-%సారక్క, సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థ నిర్మాణం, ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు బరాజ్‌ల పునరుద్ధరణ పనుల నిర్వహణ, జలాశయాల్లో పూడిక తొలగింపు, దేవాదుల ప్రాజెక్టు పురోగతి, ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వకాల పునరుద్ధరణ, సింగూరు కాల్వ లైనింగ్ తదితర అంశాలపై ఈ సమీక్షలో మంత్రి చర్చించారు. కోర్టు కేసులు, ఎన్జీటీ కేసులను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు.

## మొంథా తుపాను ఎఫెక్ట్: తెలంగాణలో నేడు, రేపు అతి భారీ వర్షాలు.. 92 రైళ్లు రద్దు

అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తెలంగాణలో రాబోయే రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం నేడు, రేపు తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా నేడు పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటల కొనుగోళ్లు జరుగుతున్నందున, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పరిస్థితిని సమీక్షించారు. మరోవైపు, ప్రయాణికుల భద్రత దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. తుపాను ప్రభావిత ప్రాంతాల మీదుగా ప్రయాణించే 92 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వీటిలో హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే 10 ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఉన్నాయి. నేడు, రేపు రద్దయిన వాటిలో జన్మభూమి, ఫలక్‌నుమా, గోదావరి, గరీబ్‌రథ్, విశాఖ ఎక్స్‌ప్రెస్ వంటి కీలక రైళ్లు ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ విజయవాడలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

### రేపు 'సినీ కార్మికుల' అభినందన సభ..
## హాజరుకానున్న రేవంత్
### సాయంత్రం 4 గంటలకు 'సినీ కార్మికుల' అభినందన సభ
### యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనున్న సభ
### కార్యక్రమానికి హాజరు కానున్న సినీ పెద్దలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు యూసుఫ్‌గూడలో సినీ కార్మికుల అభినందన సభలో పాల్గొననున్నారు. ఈ సభ రేపు సాయంత్రం నాలుగు గంటలకు యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు హాజరు కానున్నారు. ఇదిలా ఉండగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 31 నుంచి నవంబర్ 9వ తేదీ వరకు ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 31న సాయంత్రం 7 గంటలకు వెంగళ రావునగర్, సాయంత్రం 8 గంటలకు సోమాజిగూడలో రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తారు. నవంబర్ 1న సాయంత్రం 7 గంటలకు బోరబండ, సాయంత్రం 8 గంటలకు ఎర్రగడ్డలో ప్రచారం ఉంటుంది. నవంబర్ 4న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు రహమత్ నగర్‌లో ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. నవంబర్ 5న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు యూసుఫ్‌గూడలో రేవంత్ రెడ్డి ప్రచారం చేయనున్నారు. నవంబర్ 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల మధ్య 6 డివిజన్‌లలో మోటార్ సైకిల్ ర్యాలీ, నవంబర్ 9న ఉదయం 10 గంటలకు షేక్‌పేటలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు.

## తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

ఆ పదవిలో కొనసాగుతారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 సంవత్సరాలు. జస్టిస్ సూర్యకాంత్ హర్యానాలోని హిసార్ జిల్లాలో 1962 ఫిబ్రవరి 10న మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన దాదాపు రెండు దశాబ్దాలపాటు న్యాయమూర్తిగా అనుభవం గడించారు. అధికరణ 370 రద్దు, వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, స్త్రీ, పురుష సమానత్వం వంటి అంశాల్లో మైలురాళ్ల వంటి తీర్పులిచ్చారు. వలస పాలన కాలంనాటి రాజద్రోహం చట్టాన్ని సస్పెండ్ చేసిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ కూడా ఉన్నారు. ఈ చట్టాన్ని ప్రభుత్వం సమీక్షించే వరకు దీని కింద కొత్త కేసులను నమోదు చేయవద్దని ఆదేశించారు. బీహార్‌లో ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన 65 లక్షల పేర్లను, వివరాలను వెల్లడించాలని ఈసీని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఈ ఆదేశాలిచ్చారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా అన్ని బార్ అసోసియేషన్లలోనూ మూడింట ఒక వంతు స్థానాలను మహిళలకు కేటాయించాలని ఆదేశించారు. రక్షణ దళాలకు వన్ ర్యాంక్-వన్ పెన్షన్‌ను సమర్థించారు. ఇది రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటయ్యేదేనని తెలిపారు. సాయుధ దళాల్లో పర్మనెంట్ కమిషన్‌లో సమానత్వం కావాలని మహిళా అధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపారు. 1967నాటి ఆలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం తీర్పును రద్దు చేసిన ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో సూర్యకాంత్ కూడా ఉన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి ఉన్న మైనారిటీ హెూదాపై పునఃపరిశీలన చేసేందుకు ఈ తీర్పు బాటలు తెరిచింది. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలో కూడా ఆయన ఉన్నారు. చట్ట వ్యతిరేక నిఘా ఆరోపణలపై దర్యాప్తు కోసం సైబర్ నిపుణులతో ఓ కమిటీని ఈ ధర్మాసనం ఏర్పాటు చేసింది. దేశ భద్రత ముసుగులో రాజ్యం స్వేచ్ఛగా వ్యవహరించజాలదని చెప్పింది.

## మూడోసారి అధ్యక్ష పదవికి సై.. ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అంశంపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరంగా అవకాశం లేనప్పటికీ, 2028లో మళ్లీ పోటీ చేసే ఆలోచనను ఆయన తోసిపుచ్చలేదు. తన మాజీ వ్యూహకర్త స్టీవ్ బానన్ చేసిన సూచనపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ మీడియాతో మాట్లాడిన ట్రంప్, "మూడోసారి పోటీ చేయడాన్ని నేను కచ్చితంగా ఇష్టపడతాను. నాకు మునుపెన్నడూ లేనంత మంచి ఆదరణ ఉంది" అని అన్నారు. అయితే, వెంటనే మాట మార్చుతూ, "దాని గురించి నేను నిజంగా ఇంకా ఆలోచించలేదు" అని పేర్కొన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్షుడిగా పనిచేయడానికి వీల్లేదు. పొలిటికో కథనం ప్రకారం, ట్రంప్ సన్నిహితుడైన స్టీవ్ బానన్, ఆయన మూడోసారి పోటీ చేయాలని బలంగా వాదిస్తున్నారు. దీనికోసం ఒక ప్రణాళిక కూడా సిద్ధంగా ఉందని తన పాడ్‌కాస్ట్‌లో ఇటీవల బానన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో తన తర్వాత రిపబ్లికన్ పార్టీని నడిపించే నాయకులపై కూడా ట్రంప్ స్పష్టత ఇచ్చారు. 2028 అధ్యక్ష ఎన్నికల బరిలో విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాన అభ్యర్థులుగా ఉంటారని సంకేతాలిచ్చారు. "మన దగ్గర చాలా మంచి నాయకులు ఉన్నారు. వారిలో ఒకరు ఇక్కడే నిలబడి ఉన్నారు" అంటూ రూబియోను ఉద్దేశించి అన్నారు. "ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా అద్భుతమైన వ్యక్తి. వీరిద్దరికీ వ్యతిరేకంగా ఎవరూ పోటీ చేయరని నేను భావిస్తున్నాను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ ఆసియా పర్యటనలో ఉన్నారు. మలేషియాలో ఆసియాన్ సదస్సులో పాల్గొన్న ఆయన, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని జపాన్‌లోని టోక్యోకు చేరుకున్నారు. మలేషియా పర్యటన ముగింపు సందర్భంగా అక్కడి అధికారులు, ప్రజలకు ఆయన అభివాదం చేశారు.

# చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేయాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



మిర్యాలగూడ , అక్టోబర్27:-( వార్త మిర్రర్)

కార్మికుల హక్కుల చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేస్తుందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని అందులో భాగంగానే లేబర్ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అగ్రిమెంట్లు, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు నిర్వీరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం బలమైన పోరాటాలు చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని డీఈఓకు వినతి



మిర్యాలగూడ అక్టోబర్ 27:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని 6వార్డ్ ఇందిరమ్మ కాలనీ ఏర్పాటై సుమారు 20 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో బడుగు బలహీన వర్గాల చెందిన పిల్లలు చదువు%శ్రీ%కునేందుకు బైపాస్ రోడ్డు దాటి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితి నెలకొందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. %ూ%ఇందిరమ్మ కాలనీలో సుమారు 2,000 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారిని%శ్రీ% దృష్టిలో పెట్టుకొని పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ%శ్రీ% పాఠశాల ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీ చెందిన పిల్లల విద్య కోసం వెంటనే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారని స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్తు చేస్తున్నారు. పాఠశాల ఏర్పాటు విషయమై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాలరెడ్డి సహకారంతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని కలిసి ప్రభుత్వ పాఠశాల తక్షణమే ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం గ్రీవెన్స్ డే లో భాగంగా నల్గొండ డీఈఓ బిక్షపతికి 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటకృష్ణ ,పల్లె భాస్కర్, రాచూరి బిక్షం, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ లు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమైనవి..

## సబితా ఇంద్రారెడ్డి




వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం ఆటో డ్రైవర్లకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గము సోమాజిగూడ డివిజన్‌లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మరియు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆటో డ్రైవర్లకు సంఘీభావంగా ఆటోలో ప్రయాణం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా వారు ఆటో డ్రైవర్లతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు ఏమో కానీ జీవితాలు చీకటి అయ్యాయని,.. ఈ ఎం ఐ లు కట్టలేక, ఇంటిని నడపలేక ఆటో డ్రైవర్ల జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయి అని అన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పరిపాలన లో కుటుంబాలను పోషించుకోలేక 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు వారికీ 5,00,000 ఇస్తామని ప్రభుత్వం అన్నది.. ఇప్పటి వరకు ఓక్కరికి కుడా ఇవ్వలేదు.కాంగ్రె పార్టీ వచ్చాక మా జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయని ఆటో డ్రైవర్లు అన్నారు అని తెలిపారు. ఆటోలో ప్రయాణం చేస్తూ డ్రైవర్ల కష్టాలు తెలుసుకుంతుంటే కంటికి దుఃఖం వచ్చింది. వారు కుడా దుఃఖంతో వారి బాధలు చెప్పుకున్నారన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రోజువారి ఖర్చులు పోను వెయ్యి నుండి 1200 సంపాదించే వారమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రోజు కనీసం 500 కూడా సంపాదించలేకపోతున్నామని ఆటో డ్రైవర్లు వాపోయారు అని తెలిపారు ఇప్పటికే చాలి చాలని సంపాదన తో ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతుంటే చలాన్ల పేరుతొ పోలీసులు ఇబ్బంది పెడుతున్నారన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం తీసుకొచ్చింది దానికి మేము వ్యతిరేకం కాదు కానీ ఆ పథకం తీసుకొచ్చినప్పుడు దానివల్ల ఇతర ఏ వర్గమైనా ఇబ్బందులు పడుతుందా లేదా అనేది ఈ ప్రభుత్వం అంచనా వేయలేకపోయింది అని అన్నారు.,.. పర్యావసానముగా ఆటో డ్రైవర్లు వారి రోజువారి జీవితం గడుపుకోలేని దుర్భర స్థితిలోకి వెళ్లిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆటోడ్రైవర్లకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు మరియు ఆటోనగర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు అని తెలియజేస్తూ,..సంవత్సరానికి 12,000 చొప్పున రెండేండ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ లకు 24,000 బాకీ పడ్డది అని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వము మొద్దు నిద్ర వీడి ఆటో డ్రైవర్లకు ఇప్పటివరకు బాకీ పడ్డ 24,000 వెంటనే ఇవ్వాలి అని,. అదేవిదంగాసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో నగర్ నిర్మించాలి అని, చనిపోయిన ఆటో డ్రైవర్లకు 5,00,000 లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.



# భూపతిపూర్ లో ఘనంగా వినాయక ప్రతిష్ట

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో ని హనుమాన్ ఆలయంలో వినాయక ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు చెరుకు మహేశ్వర శర్మ, మహేష్ శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు కాయితీ మురళి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, బొడ్డుపల్లి విజయ్, పొడకంటి హరీష్, మామిడాల నాగరాజు, కొమ్మదిలీప్, గంగరాజాం, గోపి, అరవింద్, శంకర్ మరియు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్బన్ ప్రాజెక్ట్

# గ్రేడ్ వన్ సూపర్వైజర్‌గా నిహారిక



మిర్యాలగూడ అక్టోబర్ 27:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో గ్రేడ్ ఒన్ సూపర్వైజర్ గా ఐటిపాముల నిహారిక సోమవారం ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు నియామాక పత్రాన్ని అందజేసీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖలో భర్తీ చేసేందుకు టీజీపిఎస్సీ ప్రత్యేక రిక్రూట్మెంట్ పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడించి, శాఖకు అప్పగించగా నల్లగొండ జిల్లాకు 11 మందిని రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆయా ప్రాజెక్టులకు కేటాయించారు. ఈ సందర్భంగా పిఓ మమత మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఒక సూపర్వైజర్ పోస్టు ఖాళీగా ఉండేనని ఆమె తెలిపారు. ప్రస్తుత నియామకంతో సరిపోను సూపర్ వైజర్లు ఉన్నారన్నారు. అదేవిదంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టుల ఖాళీలు ప్రభుత్వానికి నివేదించి ఉన్నామని ఆమె తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోనాణ్యమైన గుడ్లు, పాలు, బాలామృతం, భోజనం, పౌష్టిక ఆహారమందిస్తున్నామని తెలిపారు. నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఉదయం 5 గంటలకే రైతుబజారు పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

## :: పారిశుద్యం సక్రమంగా చేయాలి




మిర్యాలగూడ, అక్టోబర్ 27:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్ ను సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు ఆకస్మికంగా సందర్శించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్మార్కుట్ అంతా తిరిగి పరిశీలించారు.మార్కెట్ అంతా పరిశుభ్రంగా ఉండాలని మున్సిపల్ సిబ్బందిని కోరారు.రైతులు, వ్యాపారులతో మాట్లాడి పారిశుధ్యం గురించి వారు ఎదురుకుంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు కూడా రోడ్డుపై కాకుండా తమకు కేటాయించిన షాపులలో కూరగాయలు పెట్టుకోవాలని సూచించారు. ప్రతిరోజు వ్యర్థ కూరగాయల కుప్పలను శుభ్రపర్చాలని మున్సిపల్ సిబ్బందికి అదేశించారు. బజారుకు వచ్చే వినియోగదారులకు, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మునిసిపల్ సిబ్బందిని కోరారు.

# మిడ్ డే మీల్స్ వర్కర్స్ వేతనాలు చెల్లించాలి

## అదనపు జిల్లా కలెక్టర్ అమిత్ కు ఎఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్



మిర్యాలగూడ, అక్టోబర్ 27:- (వార్త మిర్రర్) ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల చెల్లింపులను ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం చేశాయని. చెల్లింపులకు సత్వరమే చర్యలు చేపట్టాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్ డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కార్మికులతో కలిసి సోమవారం నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల చెల్లింపులకు నిధులు విడుదల చేశామని ప్రభుత్వం చెబుతున్న సొమ్ము ఖాతాలో జమ కావడం లేదన్నారు. సంవత్సర కాలం నుంచి వంట బిల్లులు. గౌరవ వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో వేతనం రూ.10,000 చెల్లిస్తామని హామీ ఇచ్చిందని మాట నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వం గుడ్లను సరఫరా చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. వంట గ్యాస్. సరుకులను ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా 9, పదవ తరగతి బడ్జెట్ను పీఎంఎస్ ద్వారా చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వరి. జిల్లా నాయకులు విజయలక్ష్మి. కార్మికులు వెంకటమ్మ. రహి మునిసా . సుజాత. జి రమేష్. విజయ కుమారి. లీల. నాగమణి ఉన్నారు



# కరెంట్ షాక్ తో మృతి చెందిన యువకుడి కుటుంబానికి అండగా నిలిచిన భాస్కర్ ఫౌండేషన్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్27( వార్త మిర్రర్)

సంస్థాన్ నారాయణపురం గుజ్జ గ్రామానికి చెందిన చేన్నోజు రామాచారి వయస్సు 26, ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించాడు.ఈ నేపథ్యంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి భరోసగా నిలిచి 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.కుటుంబానికి ఒక క్వింటల్ బియ్యం ఇస్తామని హామీ ఇచ్చి ఒంటరిగా ఉన్న ఆ తల్లికి మునుముందు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్,ఒర్సు విజయ్,ఎలిజాల శ్రీను,సిలువేరు సతీష్,పోలోజు వెంకటేష్,ఎర్ర పవన్,చాడ లింగస్వామి,చాడ రాములు,చాడ నరసింహ,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.



# భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ్య సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ భూపతిపూర్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం సోమవారం సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధ్యక్షులు 2024%-%2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలను సభ్యులకు సమర్పించారు. సంఘం ద్వారా సుమారు 7 కోట్ల రూపాయల దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించి, సంఘంలో డిపాజిట్లు పెడితే మరిన్ని సేవలు అందించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య, డైరెక్టర్లు కొమ్ము గంగరాజం, నేతుల లక్ష్మీనారాయణ, కొసరి మహేష్, మాజీ ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, కార్యదర్శి ఎల్లాల చంద్రశేఖర్, సిబ్బంది రాజేష్, రంజిత్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# రాయికల్, మహితపూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27

జగిత్యాల జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధి లోని పీపీసీ రాయికల్, పీపీసీ శివాజీనగర్, పీపీసీ మహితపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బేతి మోహన్ రెడ్డి, ఎంఆర్ఐ పద్మయ్య, దేవాదాసు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు, కౌన్సిలర్ తురగ శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ గన్నే రాజారెడ్డి, గోపి రాజారెడ్డి, తలారి రాజేశ్, డైరెక్టర్లు కొల్ల నారాయణ, కైరం రమణ, పాలడుగు నర్సింహారెడ్డి, పాక్స్ సీఈఓ. ఎ.రవికుమార్, సెంటర్ ఇంచార్జి లు తిరుపతి, మహేష్, శంకర్, రాజేష్, భూమేష్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఆరవ రోజు 2500 మందికి అన్న ప్రసాదం

మిర్యాలగూడ అక్టోబర్ 27:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణం అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో ఆరో రోజు సోమవారం దాదాపు 2,500 మంది అయ్యప్పస్వామి, ఆంజనేయ స్వామి, శివస్వామి మాలధారణ చేసిన స్వాములు అన్నప్రసాధ వితరణ స్వీకరించారన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మాలధారణ చేసిన స్వాములకు రాష్టంలో ఎక్కడ లేని విధంగా వేలాదిమందికి 41 రోజులు అన్నప్రసాధ వితరణ చేస్తున్న అన్నదాత ఎమ్మెల్యే బఎల్ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, ఎల్.రవినాయక్, యాదగిరి, రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, హనుమాన్ పేట కాంగ్రెస్ పార్టీ 22 వ వార్డు ఇంచార్జ్ డాక్టర్ గోవర్ధనచారి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## ఈరన్ శారద దశదిన కార్యక్రమంలో పాల్గొనీ నివాళి అర్పించిన శ్రీనివాస్ గౌడ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మాదాపూర్ డివిజన్ పరిధిలోని సంఘ సేవకులు ఈరన్ శారద దశదిన కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నీ వర్గాల ప్రజలు, పార్టీ ల ప్రతి నిధులు పాల్గొని శారద చిత్ర పటానికి పూలమాలతో అలంకరించి ఆమెకి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యుల కీ ప్రగాఢ సానుభూతి నీ ఈ సందర్భంగా తెలిపారు.




## మా అమృతం కిచెన్, కేటరింగ్ ప్రారంభోత్సవం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మా అమృతం కిచెన్ కేటరింగ్ ను ముఖ్యఅతిధులుగా పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులతో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మా అమృతం కిచెన్ కేటరింగ్ యాజమాన్యం శిరీష్, ప్రవీణ్ లకి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని శాఖలుగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సుద్దపల్లి విజయకృష్ణ, గోపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, రమణ, శ్రీనివాస్, రాజ్, వినోద్, మంజు, హేమ, సరస్వతి, జోషి, యాదగిరి, హరి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు మాజీ మంత్రి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి: ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 27....మాజీ మంత్రి బిఆర్ఎస్ సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు క్షమాపణలు చెప్పాలని ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్యాబినెట్ ను అవమానపరుస్తూ మాట్లాడడం అత్యంత బాధాకరమని కొత్తపల్లి తిరుపతి పేర్కొన్నారు. క్యాబినెట్ అంశాలను బహిరంగంగా చర్చిద్దాం అంబేద్కర్ విగ్రహం దగ్గరికి రమ్మని ఎమ్మెల్యే హరీష్ రావుకు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరు లక్ష్మణ్ సవాల్ విసిరారు.చర్చకు రాకుండా హరీష్ రావు వారి ఎమ్మెల్యేను పంపిస్తామని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని అభిప్రాయపడ్డారు. బంజారాహిల్స్ మినిస్టర్ వసతి గృహంలో మంత్రి అడ్డూర్ లక్ష్మణ్ మీడియా సమావేశంలో కొత్తపల్లి తిరుపతి పాల్గొని మంత్రికి మద్దతు తెలిపారు.ఓయూ జేఏసీ మరియు బహుజన విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

# ముఖ్యమంత్రి హామీ అమలు దిశగా ఓయూ సమగ్రాభివృద్ధి కోసం ఉన్నతస్థాయి కమిటీ పర్యటన





సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 27...ఓయూను అగ్రగామి విద్యాసంస్థగా రూపుదిద్దాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి కమిటీ సోమవారం ఓయూలో పర్యటించింది. ముఖ్యమంత్రి హామీ అమలు దిశగా ప్రణాళికలను సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి సలహాదారు డాక్టర్ కె. కేశవరావు నేతృత్వంలోని బృందం క్యాంపస్ లోని ఆయా కళాశాలలు, మౌళిక వసతులను పరిశీలించింది. వెయ్యికోట్ల రూపాయల నిధులతో రానున్న 30 ఏళ్ల విద్యా అవసరాలకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిటీ అభిప్రాయపడింది. ప్రపంచ స్థాయి తరగతి గదుల నిర్మాణం, అత్యాధునిక ఆడిటోరియాలు, కేంద్రీకృత డిజిటల్ లైబ్రరీ, సమీకృత విద్యార్థి వసతి గృహాలు నిర్మించాలని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. పర్యావరణ అనుకూల వాతావరణాన్ని కల్పించటం, సౌర శక్తి వనరులను వినియోగించుకోవటం, కేంద్రీకృత వ్యాయామశాలలను అందుబాటులోకి తీసుకురావటం లాంటి చాలా అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. మౌళిక వసతుల కల్పన ద్వారా ఓయూను విద్యా, పరిశోధన, ఆవిష్కరణలకు నిలయంగా మార్చవచ్చన్నది ప్రభుత్వ ఉద్దేశమని కమిటీ పెద్దలు వెల్లడించారు. ప్రభుత్వ సహకారంతో తెలంగాణ విద్యార్థులకు ప్రయోజనం చేకూరటంతో పాటు ఇక్కడి విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో రాణించే అవకాశం ఏర్పడుతుంది. ఓయూ ఖ్యాతిని మరో వెయ్యి సంవత్సరాల వరకు కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి ఓయూ సందర్శన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వెయ్యికోట్లతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళికలు తయారు చేసేందుకు ముఖ్యమంత్రి సలహాదారు డాక్టర్ కె. కేశవరావు, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, ఐఏఎస్, కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ శ్రీమతి శ్రీదేవసేన, ఐఏఎస్, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం లు కమిటీ సభ్యులతో సమీక్షించారు. అంతకు ముందు ఎ. దేవసేన, అధ్యక్షతన, ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం కన్వీనర్గా కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ కళాశాల, గ్రంథాలయ సౌకర్యాలు, ఆర్ట్స్ కళాశాల, లా కళాశాల, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, భీమా, దుందుభి, సెంటినరీ లేడీస్ హాస్టల్, డి, ఇ హాస్టల్స్, సిఫ్ ఆర్డి భవనం, లేడీస్ హాస్టల్లోని స్విమ్మింగ్ పూల్తో సహా ఆయా ప్రాంతాలను సందర్శించారు. విద్యార్థి నివాసాల మౌలిక సదుపాయాలపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రస్తుత సదుపాయాలు, హాస్టళ్లు శిథిలావస్థలో ఉన్నాయని, వాటికి తక్షణమే సమగ్ర పునరుద్ధరణ, ఆధునికీకరణ అవసరమని సభ్యులు నిర్ధారించారు. ఉన్నత స్థాయి కమిటీ నిపుణుల బృందంలో విశ్రాంత ఉపకులపతి ఆచార్య తిరుపతిరావు, ఈ డబ్ల్యూ ఐ డి సి. ఎండీ గణపతి రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ గంటా చక్రపాణి, విశ్రాంత ఇంజినీర్లు ప్రొఫెసర్ బషారత్ అలీ, టి. బాబు రాజు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెంద్ర కుమార్ నాయక్ లు పర్యవేక్షించారు. కమిటీకి ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, చీఫ్ వార్డన్, ఇతర అధికారులు సమాచారం అవసరమైన సమాచారాన్ని అందించారు.

# కల్వకుర్తి పట్టణ అభివృద్ధి పై కమిషనర్ సమీక్ష

కల్వకుర్తి అక్టోబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణం అభివృద్ధి పనులు ఆదాయ వనరుల పెంపు, శానిటేషన్ మెరుగుదల వంటి అంశాల పై పురపాలక కమిషనర్ మహమ్మద్ షైక్ కల్వకుర్తి పట్టణంలోని పురపాలక కార్యాలయంలో సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు, వివిధ భాగాల పనితీరు పై సమీక్ష జరిపి, అధికారులకు తగిన సూచనలు తెలియజేశారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో 100 శాతం ఆస్తిపన్నులు, నీటి కులాయి పన్నులు, షాపుల అద్దెలు వసూలు చేయాలని రెవెన్యూ విభాగానికి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను పూర్తిగా ఆన్లైన్లో జియో ట్యాగ్ చేయాలని వార్డు ఆఫీసర్స్ కు తెలిపారు. అంతేకాకుండా పట్టణంలోని మాంసం విక్రయ దారులు పశు వదశాలలు క్లీనింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే నీటి కులాయి కనెక్షన్లు ఆన్లైన్లో పొందుపరిచి అనుమతి లేని కనెక్షన్లపై పెనాల్టీ విధించాలని ఏ ఈ.ఈ కి ఆదేశాలు ఇచ్చారు. అదనంగా విధి విక్రేతల సర్వే పూర్తి చేసి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని బ్యాంకు లింకేజీలను పెంచాలని మెప్మా అధికారులను కోరారు.పట్టణ పరిధిలో తడి పొడి చెత్తను వేరువేరుగా ఇంటింటికి కలెక్ట్ చేయాలని, రోడ్లపై చెత్త కనిపించకుండా స్వీపింగ్ చర్యలు బలోపేతం చేయాలని, మురికి కాలువలను శుభ్రపరచాలని,



సానిటర్ విభాగాన్ని సూచించారు, ఈ సమావేశంలో,ఏ ఇ ఇ షబ్బీర్ అహ్మద్, మేనేజర్వి వి ఎల్ పి రాజకుమారి నోరి, సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, అకౌంటెంట్ రమేష్,ఇ ఇ శివ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాం: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ అక్టోబర్ 27:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో 2025 -27 ఎక్సైజ్ సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని154 మద్యం దుకాణాలకు వచ్చిన 4906 దరఖాస్తుల నుండి లక్కీ డ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తుల లో జిహెచ్ఎంసి తర్వాత నల్గొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందన్నారు. మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయడం జరిగిందని, మద్యం దుకాణాలకు ఎంపికైన వారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపనున్నామని ఆమె వెల్లడించారు. కాగా గౌడ సామాజిక వర్గానికి 34, మద్యం దుకాణాలు, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4 దుకాణాలను కేటాయించడం జరిగిందని ఎక్సయిజ్ సూపరింటిండెంట్ సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో నల్గొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు హాజరయ్యారు.



# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఓయూ లో ఈస్ట్ జోన్ పోలీసులు రక్తదాన శిబిరం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 27 ... పోలీసు అమర వీరుల సంస్మరణ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని చిలుకలగూడ, ఒ.యూ డివిజన్ల ఆధ్వర్యంలో సోమవారం ఓయూలోని నాన్ టీచింగ్ హోంలో నిర్వహించిన ఉచిత రక్త దాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. పలువురు ఎస్సైలు, పీస్ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొని రక్తదాన చేశారు. ఈ రక్తధాన శిబిరాన్ని ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య ఒ.యూ ఏసీపీ జి. జగన్, చిలుకలగూడ ఏసీపీ కె. శశాంక్ లు పాల్గొని బ్లడ్ డోనేషన్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ నర్సయ్య మాట్లాడుతూ డీజీపీ, నగర సీపీల ఆదేశాల మేరకు తాము రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదానమే ప్రాణదానం అన్నారు. పోలీసులు విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆపద సమయాల్లో రక్త దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భలున్నాయన్నారు. అనంతరం ఏసీపీ గ్యార జగన్ మాట్లాడుతూ రక్తదాన%శి% గొప్ప కార్యక్రమం అన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. సేకరించిన బ్లడ్ ను తలసేమియా వ్యాధి రోగులకు సహాయం




చేసేందుకు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఇన్సెపెక్టర్ ఎం. అప్పలనాయుడు, చిలుక గూడ అనుదీప్, వారసి గూడ ఇన్స్ పెక్టర్ ఎ. మధుసూధన్ రెడ్డి, నల్లకుంట ఇన్స్ పెక్టర్ కె. మారుతితో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.





## దేవాలయ ప్రాంగణంలోని చెట్లు కొట్టివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### దైవ దర్శనం తర్వాత చెట్ల కిందనే భక్తులు ధ్యానం, సేద తీర్చుకునే పవిత్రమైన వృక్షా సంపద

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోని అతి పురాతనమైన ప్రాముఖ్యత కలిగిన శ్రీ త్రిలింగేశ్వర దేవాలయ సముదాయంలోని చెట్లను నరికి, ఆదాయం కోసం అమ్ముకున్న కమిటీ వారిపై చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, తాజ్ పూర్ గ్రామ ప్రజలు, శ్రీ త్రిలింగేశ్వర ఆలయానికి వచ్చే భక్తులు స్వామివారి దర్శనం తర్వాత ఆ చెట్ల కిందనే సేద తీరేవారని చాలామంది భక్తులు ధ్యానం కూడా చేసుకునేవారని గ్రామస్తులు తెలిపారు, దేవాలయ కమిటీ సభ్యులు కలప చెట్లను నరికి 20వేల రూపాయలకు అమ్ముకోవడం, ఆలయ ప్రాముఖ్యతను, భక్తుల సౌకర్యాలను తుడిపివేసి,తాజ్ పూర్ గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం ధనార్జన కోసమే చెట్లని అమ్ముకోవడం అన్యాయమన్నారు, అటవీ శాఖ అధికారులు చెట్లను నరికిన కమిటీ సభ్యుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## ఈరన్ శారద దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించిన పుర సూర్య



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని సంఘ సేవకులు ఈరన్ శారద దశదిన కార్యక్రమంలో రామోస్ హ్యూమన్ రైట్స్, శేలింగంపల్లి నియోజకవర్గం చైర్మన్, మరియు తెలంగాణ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి సెలిగపల్లి నియోజకవర్గం పుర సూర్య పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆన్నీ వర్గాల ప్రజలు, పార్టీ ల ప్రతినిధులు పాల్గొని శారద చిత్ర పటానికి పూలమాలతో పుర సూర్య అలంకరించి ఆమెకి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యుల కీ ప్రగాఢ సానుభూతి నీ ఈ సందర్భంగా తెలిపారు.



## చదువుల తల్లి తేజశ్రీ కి (మాస్) మహా ఆది సేవా సంఘం ఆదరణ

కొండ మల్లేపల్లి అక్టోబర్ 27 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అందుగుల వెంకటయ్య సైదమ్మల చిన్న కూతురు తేజశ్రీ నీట్ ఎంబిబిఎస్ లో సీటు సాధించి ఆర్థిక సోమత వలన ఇబ్బందులు పడుతున్న సందర్భం లో ఇటీవల పత్రికాలలో చూసి స్పందించిన మాస్( మహా ఆది సేవ సంఘం) సభ్యులు అట్టి కుటుంబాన్ని సందర్శించి వాళ్ళ యొక్క స్థితిగతులను పరిశీలించి మాస్ తరపున తన బుక్స్ నిమిత్తం 20,000/-(ఇరవై వేల రూపాయల) తక్షణ సహాయంగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాదిగ సమాజానికి చెందిన నిరుపేదలు చదువు నిమిత్తం ఇబ్బందులు ఎదురైనచో మాస్(మహా ఆది సేవా సంఘం) సభ్యులను సంప్రదించగలనీ వారు కోరారు.మధు- o91 85209 92269 విజయ్ కుమార్ - 9010730380రావులపల్లి బాలరాజు -9848159848ఈ కార్యక్రమంలో మాస్ సభ్యులు డాక్టర్ గంధం నాగయ్య డాక్టర్ వంగూరి రమేష్,బాష్పాక శీను, శైలేందర్,బాలరాజు, పద్మ, నిర్మల పి.వెంకటయ్య ల పాల్గొనడం జరిగింది.



## రైతులే స్వయంగా రోడ్డు పునర్నిర్మాణం చేపట్టారు

కల్వకుర్తి, అక్టోబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామ ప్రజలు ఒక ప్రత్యేక చరిత్రను సృష్టించారు. వెంకటాపూర్ నుండి తర్నికల్ వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రహదారి ఇరవై ఏళ్లుగా పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ, ఎన్నిసార్లు ప్రభుత్వానికి అభ్యర్థనలు పంపినా ఏ కార్యాచరణ జరగలేదు.దీంతో గ్రామ రైతులు స్వయంగా ముందుకు వచ్చి చందాల రూపంలో నిధులు సేకరించి రహదారి పునర్నిర్మాణం ప్రారంభించారు. గ్రామస్తులు రైతుల సహకారంతో బండెల రామచంద్రారెడ్డి రహదారి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి,మట్టిని సమం చేసి, ముర్రం వేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ రహదారి పూర్తయ్యాక వెంకటాపూర్ నుంచి కల్వకుర్తికి వెళ్లే దూరం తగ్గుతుందని గ్రామస్తులు వెల్లడించారు.

## నిఘా మన ఉమ్మడి బాధ్యత' ఇది కేవలం నినాదం మాత్రమే కాదు ఆచరణ లో పెట్టాలి

### - కె. పద్మనాభయ్య , ఐఏఎస్ (రిటైర్డ్), ఏ.ఎస్.సి. ఐ చైర్మన్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ...దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు -2025ను 27 అక్టోబర్ నుండి 2నవంబర్ వరకు నిర్వహిస్తోంది. ప్రస్తుత సంవత్సర నేపథ్యం "నిఘా- మన ఉమ్మడి బాధ్యత ను పాటిస్తోంది. ఈ సందర్భంగా సోమవారం దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2025 ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా చైర్మన్ కె. పద్మనాభయ్య , ఐఏఎస్ (రిటైర్డ్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, డివిజనల్ రైల్వే మేనేజర్, హైదరాబాద్ డివిజన్,ఇతర సీనియర్ అధికారులు మరియు సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ అధికారులు మరియు సిబ్బంది చేత సత్యనిష్ట ప్రతిజ్ఞ చేయించడంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా, ముఖ్య అతిథి కె. పద్మనాభయ్య , దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌తో కలిసి 58 వ ఎడిషన్ విజిలెన్స్ బులెటిన్ " అనిమిష" ను విడుదల చేశారు. ఈ బులెటిన్ దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంది . ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ కె. పద్మనాభయ్య , ఐఏఎస్ (రిటైర్డ్) మాట్లాడుతూ,రైల్వేలు మరియు రక్షణ శాఖలు దేశానికి మూలస్తంభాలని అన్నారు. రైల్వేలు భారతదేశాన్ని అనుసంధానిస్తున్నాయని మరియు దేశవ్యాప్తంగా విభిన్న సంస్కృతుల ప్రజలను మమేకం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రైల్వేల పనితీరును ఆయన ప్రశంసిస్తు భారత ఆర్థిక వ్యవస్థలో రైల్వేల ప్రాముఖ్యత ఎంతో గర్వనియమని చెప్పారు.2025 నిఘా అవగాహన వారోత్సవం అనే అంశంపై మాట్లాడుతూ - " విజిలెన్స్ - మన ఉమ్మడి బాధ్యత" అనేది కేవలం నినాదం కాదని, ఆచరణ కోసం పిలుపు అని ఆయన నొక్కి చెప్పారు. ప్రీవెంటివ్ విజిలెన్స్ యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు మరియు ప్రతి వ్యక్తి స్వీయ విజిలెన్స్ అధికారిగా ఉండాలని ప్రోత్సహించారు. కె. పద్మనాభయ్య విజిలెన్స్ విభాగం పనితీరు మరియు సుపరిపాలన యొక్క ముఖ్య అంశాలైన బహిరంగత, చట్ట నియమాలకు కట్టుబడి ఉండటం,




పారదర్శకత, పౌర కేంద్రీకృత మరియు భాగస్వామ్య విధానం మధ్య సమాంతరాలపై చర్చించారు. విజిలెన్స్ విభాగం యొక్క రోజువారీ పనిలో ఈ సూత్రాలను వర్తింపజేయడం వలన విజిలెన్స్ కేసులు తగ్గుతాయని మరియు శాఖ యొక్క సామర్థ్యం మరింత పెరుగుతుందని ఆయన నొక్కి చెప్పారు. నిర్దేశించిన విధానాలు మరియు నియమాలను కచ్చితంగా పాటించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. సైబర్ మోసాలు పెరగకుండా చూడాలని హెచ్చరించారు మరియు అలాంటి కేసులను నివారించడం పై అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్ ముందుగా ఈ సభలో ప్రసంగించారు. 2025 విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ నేపథ్యం - " విజిలెన్స్ - మన ఉమ్మడి బాధ్యత" అనేది భారతీయ రైల్వేలకు మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి చాలా సందర్భోచితంగా ఉందని ఆయన అన్నారు. విజిలెన్స్ అనేది ప్రతి వ్యక్తి తమ చర్యలు, నిర్ణయాలు మరియు సమగ్రత ద్వారా సమర్థించాల్సిన సమిష్టి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యోగులు ప్రతిరోజూ సజావుగా కార్యకలాపాలు నిర్వహించే దక్షిణ మధ్య రైల్వే వంటి సంస్థలో, సమగ్రతలో చిన్న లోపం కూడా భద్రత, వినియోగదారుని విశ్వాసం, ఆర్థికవ్యవస్థ మరియు ప్రజల విశ్వాసాన్ని ప్రభావితం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల నిజాయితీని ప్రోత్సహించే, పారదర్శకతను పాటించే మరియు నైతిక ప్రవర్తనను ప్రశంసించే వాతావరణాన్ని మనం పెంపొందించుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. సంతోషకరమైన మరియు న్యాయమైన సమాజాన్ని కలిగి ఉండటానికి నిజాయితీ మరియు సమగ్రతను జరుపుకోవాలి, గౌరవించాలి మరియు ఆరాధించాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో, అధికారులు మరియు సిబ్బంది అవినీతి దుష్ప్రభావాలను హైలైట్ చేస్తూ మరియు విజిలెన్స్ అవగాహన వారం యొక్క ముఖ్య సందేశాన్ని వ్యాప్తి చేస్తూ ఒక స్కిట్ ప్రదర్శించారు. ఔట్రీచ్ కార్యకలాపాలలో భాగంగా, రైల్వే పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు సి.వి.సి ఇచ్చిన ఇతివృత్తంపై ఇంగ్లీష్/హిందీ వ్యాస రచన మరియు పోస్టర్ పెయింటింగ్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 వేడుకలు

### పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్



దేవరకొండ అక్టోబర్ 27 వార్త మిర్రర్ దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ మౌనిక హాజరయ్యారు. ఓపెన్ హౌస్ సందర్భంగా పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, వివిధ విభాగాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వివరించారు.విద్యార్థులకు పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్, లాకప్, రికార్డు రూమ్, ఆయుధాగారం వంటి ముఖ్యమైన విభాగాలను చూపించారు. పోలీస్ అధికారులు తమ విధులు, బాధ్యతలను గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ, విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్పించడం, పోలీసులకు-ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంపొందించడంలో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. ప్రజల రక్షణలో పోలీసుల పాత్రను, ముఖ్యంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.విద్యార్థులు ఉత్సాహంగా వివిధ విభాగాలను సందర్శించి, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్త విద్యసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్



దేవరకొండ అక్టోబర్ 27 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ కేంద్రంలోని భవిత డిగ్రీ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ..పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నెరవేర్చలేని హామీలను ఇచ్చి గద్దనెక్కారు అన్నారు.. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముత్యాల రామలింగం గుండాల మల్లేష్,రసమళ్ళ సింహాద్రి, వరుణ్ తేజ్, ఆంజనేయులు, మనోహర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారుపునిచ్చారు.



## అధైర్య పడొద్దు అండగా ఉంటాను

### - మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ అక్టోబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామం బావాజీ తండాకు చెందిన కేతావత్ తుల్జా సతీమణి కేతావత్ ముత్యాలు వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసు యాదవ్ తో విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయంగా రూ "5000 రూపాయలు కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జర్పుల తిరుపతి, జర్పుల రాజు, రవి, నరేష్, శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.



## సహస్ర (వేయి) లింగాల దేవాలయంలో ఘనంగా అన్నపూజ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27 : జగిత్యాల రూరల్ మండలం పొలాస లో గల సహస్ర (వేయి) లింగాల దేవాలయంలో మొదటి కార్తీక సోమవారం ఏకాదశి సందర్భంగా అన్నపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి అన్నం, పప్పు, మిఠాయిలు, పాయసం వంటి వండిన ఆహారాన్ని శివలింగాలకు నైవేద్యంగా సమర్పించారు, అర్చకులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి, ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అండ్ ఫౌండర్ నలమాస గంగాధర్, అర్చకులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.